బలశాలి అంటే ఇతరులను చిత్తు చేసేవాడు కాదు. వాస్తవానికి బలశాలి అంటే ఎవరైతే కోపం కలిగినపుడు, తనను తాను అదుపులో ఉంచుకుంటాడో అతడు

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "బలశాలి అంటే ఇతరులను చిత్తు చేసేవాడు కాదు. వాస్తవానికి బలశాలి
అంటే ఎవరైతే కోపం కలిగినపుడు, తనను తాను అదుపులో ఉంచుకుంటాడో అతడు". [దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ - అసలైన శక్తి లేక బలం అంటే అది శరీర దారుఢ్యం వలన కలిగేది కాదు లేక బలశాలి అంటే ఇతర బలశాలులను చిత్తు చేసేవాడు కాేదు - అని వివరిస్తున్నారు. నిజానికి బలశాలి అంటే తీవ్రమైన కోపానికి లోనైనపుడు తనకు వ్యతిరేకంగా తానే పోరాడే వాడు, తనకు వ్యతిరేకంగా తానే శ్రమించేవాడు. ఎందుకంటే ఆ పోరాటం తనను తాను నియంత్రణలో ఉంచుకోవడం, తనను తాను అదుపులో ఉంచుకోవడం సాధ్యమయ్యేలా చేస్తుంది.

https://sunnah.global/hadeeth/te/show/5351